స్కెచ్

# "ఒక్కటంటే ఒక్కటి దొరికితే బావుణ్ణు"

ఆకలేస్తోంది.

ఎక్కడైనా ఒక్క అణా—ఒక్కటంటే ఒక్కటి—దొరికితే బావుణ్ను. పకోడీలు కొనుక్కొని పరపరా నమిలేద్దును. పోనీ ఓ రూపాయైనా సరే—దొరికితే బావుణ్ను. ఆ బ్రాహ్మణ భోజన హోటల్‌గాడి అంతు తేల్చేద్దును.


ఎవర్నైనా అడిగితే ? అవును. ఎవర్నైనా అడిగేస్తేను. ఎవర్ని? ఎవర్నైనా సరే. ఏమని? ఓ అణా ఉంటే ఇవ్వమని. ఛ ఛ అణా యేం ఖర్మ, ఓ రూపాయుంటే ఇవ్వమని. సరే నీ ఇష్టం ప్రయత్నించి చూడు. 'ప్రయత్నే ఫలే' అన్నారు పెద్దలు. అన్నారా ? అంటారంటారు. అనరు మరీ ?కడుపునిండా పకోడీలు తింటే సరి—ఛ ఛ పకోడీ లేమిటీ? అపశ్రుతి. కడుపునిండా భోజనం తింటే, బ్రేవ్‌మని త్రేన్చి ఆమాటే అంతకంటె పకడ్బందీగా పదిరెట్లు గట్టిగా నేనూ అంటాను. ఏవోళ్ళు రెడీగా ఉంటే అప్పులాళ్ళమీద ఓ చిన్న ఉపన్యాసం ఉపమానాలతో సహా దంచి పారేద్దును. అప్పు ! ఆరెరె. ఎంత ఆలస్యమైపోయిందీ? వెంటనే ఓ అణా పకోడీలు. . . .

ఎవరా వెళ్తున్నదీ? కొంపదీసి మన చక్రవర్తి కాదుగదా!... అదృష్టమంటే అలా ఉండాలి. పైలా బోణీ పంచకళ్యాణీ. అణా తప్పకుండా అప్పిస్తాడు. . .రెడీ ! 'ఓరేయ్ చక్రవర్తీ'—వినిపించుకోడేం వెధవ? 'ఓరేయ్ చక్రవర్తీ', హోరి నీ పరధ్యానం తగలెయ్యా. పిలిస్తే ఓ పట్టాన పలకవేం? పనిమీద పోతుంటే మాత్రం ! అంత వినిపించుకో నక్కర్లే ?

అయ్యగారి
శ్రీరామచంద్రమూర్తి

ఊ .... ఏం జేస్తున్నా విప్పుడు? అబ్బా !రెండొందలే జీతం ! అదృష్టవంతుడివిలే. అసలు నీ పేరులోనే ఉంది ఆ యోగం. పిల్లలా ? ఇంకేం? తొలికాన్పు ఆడపిల్లైతే ఇంటికి లక్ష్మీదేవి వచ్చినట్టే నంటారు. మరో ఏడాది తిరిగే సరికి నీకు ప్రమోషన్ కూడా వచ్చితీరుతుంది. ఊ...ఎంత వరకూ ప్రయాణం? అలాగా. సరే వెళ్ళు పాపం, ఆలస్యమైనట్టుంది. ఆ. ..ఇదిగో చూడు చక్రవర్తీ— మరేం లేదు. నువ్వు వెంటనే ఓ రూపాయి నాచేతిలో పడేసెయ్యాలోయ్. ఛాలా అర్జెంటు. నా కసలు పరాయివాళ్ళ నెవర్నీ అడగడం అలవాటు లేదని నీకు తెలుసుగా? ఏదో మనవాడివి కదా అని అడిగాను. మళ్లీ రెండురోజుల్లో ఇచ్చేస్తా...ఆ! రూపాయి లేదూ? అబద్ధం. అణాకూడా లేదూ? నిజం !... సర్లేవోయ్. ఉన్నప్పుడే ఇద్దుగాని. అనవసరంగా బాధ పడకు. . . .వెళ్ళిపోయాడు.


వీడికి చక్రవర్తి పేరు ఎవడు పెట్టాడంట? చక్కిలాలులాగా మొహమూ వీడూనూ. చచ్చు పీనుగ. అణా ఇవ్వకుండా తప్పించుకు పోయాడు



ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక తప్పక చదవండి।




మీకు నమ్మకమైన
నీలగిరి తైలం
కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది
S.d.Rao


మోడల్ జి జె 534 యు
5 వాల్వులు 3 బ్యాండ్స్ ఏసి/డిసి
ధర రు. 285/—

Today's BIGGEST RADIO BUY!



ఈ ధరలో ఎక్సైజ్ డ్యూటీ చేర్చబడింది. పన్నులు అదనం.


మోడల్ జి జె 631 ఏ 6 వాల్వులు 3 బ్యాండ్స్ పిఎం హై—ఫ్లక్స్ డెన్సిటీ స్పీకర్
ధర రు. 360/—

Only JHANKAR OFFERS SO MUCH FOR SO LITTLE!

రేడియో డివిజన్ ఇండియన్ ప్లాస్టిక్స్ లిమిటెడ్, బొంబాయి—67.
దక్షిణ ప్రాంతానికి సోల్ డిస్ట్రిబ్యూటర్లు :—
జే.ఓ.ఫోన్ కంపెనీ, 13, మింటు స్ట్రీట్, మద్రాసు—2.

# ఒక్కటంటే....

గదా, వీడికి ప్రమోషన్ వొస్తుందీ? ఊస్టింగు రాకుండా ఉంటే చాలు వీడి మొహానికి. పిసినారిప్పీనుగ. ఏమిటీ కోపానలం? తమా యించుకోవాలి కాస్త. శాంతమే భూషణంఅన్నా రు పెద్దలు. 'ప్రయత్నే ఫలీ' అన్నార్ట కూడాను. ప్రథమ విఘ్నమైతే మాత్రం ! బ్రూస్ అండ్ ది స్పైడర్ కథలో ఏం జరిగిందీ—ఒక సాలీడు ఈ దూలాన్నుంచి ఆ దూలానికి దారం ముడి పెట్టి పోయాడు. మొదటిసారి జారిపోయింది. మళ్లీ ఈ దూలాన్నుంచి ఆ దూలానికి—

ఎవరదీ? ఓహోహోహో నమస్కారం సార్. బహుకాలదర్శనం, ఎన్నాళ్ళకెన్నాళ్ళకీ? ఏమండీ, అంత గుర్తుపట్టలేనంతగా మారిపోయానా? అవునవును. చాలా కాలమైందిగదూ, గుర్తుపట్టడం కష్టమే మరి. మరే మరే గడ్డం కాస్త మాసింది లెండి. వాలకంచూచి బైరాగి అను కున్నారా? భలేవారు సార్ మీరు. మీలాంటి పరిచయస్తులు ఎలా అనుకున్నా తప్పులేదు కదండీ. ఆ. .ఇంతకీ మీరు.. ..ఎటారుకా? అంటే సుల్తానబజారా? అబీడ్సా?సికింద్రాబాదే? దూరమే సుమండీ. పాడుబస్సులు ఓ పట్టాన రావుకూడాను. అవున్లెండి. టాక్సీ ఎక్కినా మీకేచెల్లు, విమానమెక్కినా మీకే చెల్లు. ఆ. . చూశారూ? అబ్బే, మీలాంటి వాళ్లదగ్గర దాపరికమేమిటిలెండి. మీదగ్గర చిల్లరుందో లేదోనని....ఎంతోనా? ఒక్కటంటే ఒక్కటణా. పదినయాపైసల బిళ్ళైనా ఫరవాలేదు లెండి. మార్చుకుంటాను. ఆ . .ఆ. . ఉండు ఉండు. అరెరె.. బస్సుకూడా వచ్చేసిందే. డబ్బా బస్సు. డొక్కుబస్సు. ఆ. . ఇక్కడే ఉన్నాసార్. థేంక్సుసార్. చాలా థేంక్సు సార్. ఎంతో కొంత చేతిలో పడింది. ఎంత జెప్మా. అణాయేనా? అయిదు నయాపైసల బిళ్లా? రెండోదైతే పకోడీలకి ఇంకో చిన్నపైస తక్కువవుతుందే. ఎంతో కొంత. వెధవ బస్సు ఓ పట్టాన పోదేం. హమ్మయ్యా. వెళ్లింది గదా. ఇంతకీ ఆయ నిచ్చింది ఎంతా?

అమ్మ బాబోయ్ ! పావలా కాసే ! !పాతిక నయాపైసలే ! ! !నాలుగు పొట్లాల పకోడీలు విడివిడిగా కొంటే ఇంకో పైసా మిగుల్తుంది కూడాను. ఎంత ఉదారుడు ! ఎంత ఉత్తముడు ! ఎంత—పొగుడుదామన్నా మాటలు రావేం ఖర్మ? అదీ నిజమే. సంతోషం పొంగిపోతుంది కదూ. రూలు ప్రకారం ఇప్పుడు డూయెట్ పాడాలి. మరి జూలియట్ లేందే డూయెట్టేమిటే? సోపీ సోలో పాడితే? ఆనందంలో సోలో పాడాలంటే పొట్టి పంట్లాం, పొట్టికోటూ, నుదురుమీదికి జుట్టూ ఉండాలే. ఆ హీరోగాడు సంతోషంలో ఎప్పుడు సోలో పాడినా ఇవన్నీఉంటాయిగా మరి? అందుకే సోలో మని అందరమ్మాయిలూ వాడి


వెనకే పడతారు. ప్రేమించమని కాళ్ళా వేళ్ళా కూడా పడతార్స్. వాడి కాళ్ళూ వేళ్ళూ మరీ అంత మ్రి ఊడలట్లే ఉంటాయేమిటె జెప్మ పట్టుకు ఊగులాడ్డానికి?

ఇంతకీ ఆ ఉదారసార్ ఉత్తమసార్ ఏమిటబ్బా అన్నాడూ. . . .రాగి. . . .రాగిచెంబా? నా మొహం రాగి చెంబులా ఉందన్నాడా? కాదే మరి ఏమిటబ్బా అన్నాడూ....రాగి—రాగి...ఆ బైరాగి. హౌరా! బైరాగిలా ఉన్నానంటాడూ? ఎంత ధైర్యం! అసలు బైరాగి ఎవరైనా ఈ ముక్క వింటే పరువు తక్కువకి కోర్టులో ఓ కాగితం ముక్క తగిలించెయ్యడూ. . .అప్రబైరాగి సంఘం సభ్యులందరూ కలిపి ఈ ఉత్తమ సార్‌ని ఉల్లిపాయ పకోడీలా కర కర. . .ఆ. .పకోడీలు.. పకోడీలు.. పావలా పకోడీలూ వెంటనే మేసెయ్యాలి.

పావలాకీ ఇప్పుడే మేసేద్దామా? ఓ బేడ దాచుకుందాం. ఇప్మాల్ సేవింగ్సు. ఇటువంటివి మరో ఇరవై మూడు బేడలు దాచుకుంటే ఓ చొక్కా కొనుక్కోవచ్చు. ఐడిశావ్. గడ్డానికి షేవుచేసి పదిరోజులైంది గాని, సేవింగ్సుట సేవింగు. పిచ్చి పిచ్చి వేషాలెయ్యకు. ఇంకో ఇరవై మూడు బేడకాసులు నువ్వు దాచుకోలేవు, చొక్కా తొడుక్కోనూ లేవు. అంచేత ఉన్నబేడ ఉన్నప్పుడే పకోడీలు కొనేసుకో. బేడదాచుకొని చొక్కా కొన్నాట్ట చొక్కా. బేడకి గోలీగుడ్డ కూడా రాదు. ఏమనుకున్నావో. ముందు పకోడీలు పుచ్చేసుకో. కావలిస్తే పకోడీలే దాచుకో. తర్వాత తినొచ్చు. అదీ పొదుపంటే. అవునుస్మీ. నువ్వు చెప్పిందీ నిజమే! రవ్వంత నిఖార్సైన వేదాంతం కూడా సెలవిచ్చావ్. ఉన్నబేడ ఉన్నప్పుడే పకోడీలు కొనేసుకోవాలి.

నమస్కారం, నమస్కారం. ఎలాసాగుతోంది బేరం? వీకేం తక్కువయ్యా, మరో ఏడాది తిరిగేసరికి నువ్వసలు మమ్మల్ని పలుకరిస్తావా అంట? అప్పుడు అన్నీ ఋస్పెషల్సే నంటావ్. అణా పకోడీలియ్యి అయ్యరూ అని అప్పుడు నిన్ను మేం అడుగుతామా, నువ్వు అమ్ముతావా? వ్యాపారం అంతా అంతే మరి. సరే ఓ అణా పకోడీలు. . పకోడీలకి పచ్చడేమిటయ్యా, అలానే ఇచ్చెయ్. ముందు అణా తీసుకో. ఇదుగోపావలా. ఆ. . అర్ధణీ, పంతొమ్మిది పైసలూ ఇచ్చావు గదా. ఇప్పుడు మరో అణావికూడా ఈ ప్లేట్లోనే పడెయ్. ఆశ్చర్యపోతున్నావేమిటి! 'పకోడీలైతేనేమిరా పరమాన్నమైతే నేమిరా' అన్నారు ఎవరో. ఈ ఒక్క పూటకే పరమాన్నమెందుకని పకోడీలు లగాయిస్తున్నా. అదీ విషయం. ఏదీ, మరొక్క అణా పకోడీలు ఇలా వడ్డించు. ఆ. .రెండు లోటాల మంచినీళ్ళు. ... ప్రేక్. ప్రేవ్ ప్రేవ్.

వదిలిందా? చేతిలో పావలా ఉన్నంతసేపూ వెదపురుగు లాగ వెడగొతిగావ్. ఇంక సరిగ్గా ఏడు నయాపైసలున్నాయి. ఎలా ఏడవటం? ముందు ఇంకో అణావి కూడా తినెయ్. ఏడుపుకి



## దాదా హరి నూయి (అహ్మదాబాద్)

పైనుంచి చూస్తే ఏడు నుయ్యిలు ఉన్నట్లు కన్పిస్తుంది. కాని ఒక్కటే. ఇది నూయిలా కాక ఏదో దక్షిణాది దేవాలయంలా ఉండి ప్రేక్షకులకు అచ్చెరువు గొలుపుతుంది.

ఫోటో—జగన్నాథదాస్ గోవిందదాస్ (మద్రాసు-1)

ట్యూను తీరుబడిగా సెలక్టు చేసుకోవచ్చు. ఇంకా పకోడీలే? ఈ అణాదీ వేడి వేడిగా చాయి తాగుదాం. టీ ఉత్సాహము నిచ్చును. ఉత్సాహముండిన ఊళ్ళేల వచ్చును. అవునుగాని, ఉత్సాహముండిన ఊళ్ళు ఏలవచ్చును? ఏలవచ్చునో చెప్పకపోతే ఈ సామెత పూర్తిగాదే! అయినా మనకి ఊళ్ళెందుకు, ముందు చాయ్ తాగేద్దాం.

ఇదుగో నాయనా, వీ పేరేమిటన్నావ్? షాజహానా? బ్రహ్మాండంగా ఉంది. అయినా ఇదేమిటోయ్, మరీ ఇలా ఉంది టీ? కాస్త పంచదారా మరి కాసిని పాలుచుక్కలూ అందుకో. హద్దదీ, అబ్బే, బొత్తిగా చల్లారి పోతుందిస్మీ. వేడి వేడి డికాషన్నీళ్ళు కాసిని పట్రా. వేడిలేకపోతే దీనికీ గండిపేట వీళ్ళకీ తేడా ఏమిటి? మొత్తానికి భలేవాడివిలే నువ్వు. శభాష్. అదీ. అలా చెప్పగానే చేసుకుకోపోవాలి. అయినా ఒక్క మాటంటాను ఏవీ అనుకోకుస్మీ. ఆ చీమిడి ముక్కు కాస్త తుడిచేసుకో. షాజహానుకీ చీమిడి ముక్కుకీ మరి అంత అందంగా అతకదు.

హమ్మమ్మ. ఎంత బుద్ధి లేకుండా పోయిందీ— నైవేద్యానంతరం ధూమసేవ లేకపోతే ఎలా? వ్రతం చెడ్డా ఫలం దక్కా లన్నారు. మరి నయాపైసకి ఎన్ని సిగరెట్లు వస్తాయబ్బా. కొన్నైనా రావూ? కనీసం ఒక్కటైనా. ఔనౌను. కోతిమార్కు సిగరెట్లు పది నయాపైసలేగా పాకెట్టు? ఓయ్‌శెట్టూ, ఓ సిగరెట్టిలా పారెయ్. ఇవిగో డబ్బులు. అలా నవ్వుతావేం? నయాపైస మాత్రం డబ్బు కాదూ? ఓహో. . . అయాంసారీ. వెరీసారీ. బహువచన ప్రయోగం చేశాను కదూ. నాకసలు గ్రామరులో పూరు. నవ్వవయ్యా నవ్వు. నవ్విన నాపచేనే పండుతుందిలే. నాపచేను అసలు ఎందుకు నవ్విందబ్బా.

ఆహా! ఈలోకంబెంత సుందరంబు! చెదరిన పకోడీ పలుకులంబోలు ఆ మేఘంబులు... దీన్దుంపదెగ, చెయ్యి కాల్చిమరీ ఆరిపోయింది. వెధవ సిగరెట్టు. పోన్లే, తరువాత మళ్ళీ కాల్చుకోవచ్చు.

అప్పుడే కడుపులో కాస్త అదోలా ఉందే! కొంపదీసి మళ్ళీ ఆకలెయ్యదు గదా? ఈసారి ముందుగానే జాగ్రత్త పడాలి. ఎక్కడైనా ఒక్కఅణా. ఒఖ్ఖటంటే ఒఖ్ఖటి — దొరికితే బావున్ను. ★